
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
గురువారం 28 నవంబర్ 2024



## సమాజానికి చేసే సేవ శాశ్వతంగా నిలిచిపోతుంది



2



# కూర‘గాయలు’



- అధిక ధరల కారణంగా విలవిల్లాడుతున్న సామాన్యులు
- భద్రాద్రి జిల్లాలో అమాంతంగా పెరిగిన కూరగాయల ధరలు
- కార్తీకమాసం కావడంతో అనూహ్యంగా పెరిగిన డిమాండ్
- మాంసాహారానికి చేరువైన కాయగూరలు, ఆకుకూరల రేట్లు

2

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం సాధ్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని గోపాలపురం మామిడితోటలో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా, అధ్యక్షుడు సిహెచ్. విప్లవ్ కుమార్ ఆధ్వర్యంలో వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# ‘పది’లో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలి
- ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష




ఖమ్మం ఎడ్యుకేషన్/ మామిళ్లగూడెం,

పదో తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కృషి చేయాలని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల పనితీరు, పదో తరగతి పరీక్షలపై కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజతో కలిసి హెచ్ఎంలు, ఎంఈవోలతో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల జీవితంలో పదో తరగతి చాలా కీలకమని అన్నారు. ఇక్కడ - మిగతా3లో

# కూరగాయలు ‘గాయలు’

భద్రాద్రి జిల్లాలో కూరగాయల ధరలు అమాంతంగా పెరిగాయి. స్థానికంగానే ఉద్యానవన పంటలు సాగవుతున్నప్పటికీ ధరలు మాత్రం ప్రియమవుతున్నాయి. కార్తీకమాసం కావడంతో కూరగాయలు, ఆకుకూరలకు డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. ఇదే సమయంలో మాంసాహార ధరలు గణనీయంగా తగ్గాయి. ఎక్కువ శాతం మంది భక్తులు వివిధ దేవుళ్ల మాలలు ధరించడం, వారు పూర్తిగా శాఖాహారానికే పరిమితం కావడం, వారి కుటుంబాలు కూడా దాదాపు 30 నుంచి 40 రోజులపాటు శాఖాహారమే తీసుకోవాల్సి ఉండడం వంటి కారణాలతో కాయగూరలకు డిమాండ్ భారీగా పెరిగింది. ఒక్కసారిగా ధరల పెరుగుదలకు ఇదే కారణంగా కన్పిస్తోంది.

జిల్లాలో నీటి వనరులున్న పలు ప్రాంతాల్లో కూరగాయలు, ఆకుకూరల సాగు గణనీయంగా జరుగుతోంది. అయితే, జిల్లా ప్రజల వినియోగానికి అవి సరిపోవడం లేదు. అనుకూల వాతావరణం లేక ఈ ప్రాంతంలో సాగుకాని మరికొన్ని రకాలను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఆయా ప్రాంతాల్లో తుపాన్ల కారణంగా దిగుబడి తగ్గిందని, అందువల్లనే ధరలు ఒక్కసారిగా పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. అయితే, దీనిని అదునుగా భావించిన మరికొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలను పెంచుతున్నారు. అయితే, కాంగ్రెస్ సర్కారులో అధికారులకు స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుంది కాబట్టి వారు కూడా ఈ ధరల నియంత్రణపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. అవన్నీ కలిసి ప్రజల నెత్తిన ధరల భారాన్ని మోపుతున్నారు. ధరల పెరుగుదల కారణంగా మాల ధరించిన వారు, వారి కుటుంబాల వారు తప్ప మిగిలిన వారిలో వినియోగం కొద్దిగా తగ్గుముఖం పట్టింది. నిత్యం కిటకిటలాడే మార్కెట్లు కొన్నిచోట్ల వెలవెలబోతున్నాయి. ఒకప్పుడు మాంసం తినాలంటే.. ‘మన స్థాయి కాదులే..’ అని సామాన్యులు అనుకునే విధంగా నాన్ వెజ్ ధరలు ఉండేవి. కానీ.. ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. ముఖ్యంగా చికెన్ ధరలు గణనీయంగా పడిపోయాయి. కార్తీక మాసంలో నాన్ వెజ్ వినియోగించేవారు చికెన్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రస్తుతం చికెన్ ధర తగ్గి కేజీ రూ.180కి దిగి రాగా.. కేజీ చిక్కుడు కాయల ధర రూ.100కు మించి పలుకుతోంది. టమాటాను కొందరు వ్యాపారులు.. కేజీ రూ.50 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నారు. రూ.10కి విక్రయించే.. చిన్న సొరకాయను రూ.50 చెబుతున్నారు. ఆకుకూరల ధరలు ఇంకా ప్రియంగా కన్పిస్తున్నాయి. రూ.20కి మూడు కట్టలు మాత్రమే ఇస్తున్నారు. రూ.20కి మూడే నిమ్మకాయలు వస్తున్నాయి. ఉల్లిపాయలు కూడా కేజీ రూ.60 చెబుతుండడం గమనార్హం.

**ఇంత ధరలు ఎప్పుడూ చూడలేదు..**

కూరగాయల ధరలు ఇంతలా పెరగడం ఎప్పుడూ చూడలేదు. ఈ ధరలు చూస్తే కొనే పరిస్థితి, తినే పరిస్థితి కన్పించడం లేదు. టమాటా, మిర్చి ధరలు భారీగానే పెరిగాయి. చిక్కుడు కాయలు రూ.100 దాటి ఉంటే మాలాంటి సామాన్యులు ఎలా కొనగలరు. దానికంటే అర కేజీ చికెన్ కొనుక్కోవడం మేలనిపిస్తోంది. మార్కెట్‌లోని ధరల పట్టికలో రేటు కంటే.. వ్యాపారులు పెంచి చెబుతున్నారు.

**ధరల నియంత్రణ చేసేదెవరు?**

కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. ధరల నియంత్రణ చేసే అధికారులు ఎక్కడా కన్పించడం లేదు. వారు ఆఫీసులో కూర్చోకుండా ఒక్కసారి మార్కెట్లోకి వచ్చి చూస్తే ధరలు ఎంతలా పెరిగాయో తెలుస్తుంది. ఒక సొరకాయ తీసుకుంటే రూ.50 చెబుతున్నారు. అది ఒక్కపూట కూడా రావడం లేదు. రెండో పూటకు మరో కూర వండాల్సి వస్తోంది. దానికి మరో రూ.100 వరకూ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# మోసాలు, 66 అబద్ధాలతో కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీ

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో పాలన-పరిపాలన తీరులో కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీది ఒకే పంథా కొనసాగిస్తూ, కేవలం ప్రజలను నమ్మించేందుకు విమర్శలు-ప్రతివిమర్శలకు పరిమితమవుతున్నాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఐ-ఒంచీ వసూళ్లకు పాల్పడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఖీ-ఒంచీ వసూళ్లు చేస్తోందంటూ ఆరోపణలు గుప్పించారు. రాహుల్ గాంధీకి ఎడమ కన్ను కేసీఆర్ అయితే.. కుడికన్ను రేవంత్ రెడ్డిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. నాడు మియాపూర్ భూముల వ్యవహారం, మూసీ సుందరీకరణ, ప్రాజెక్టులకు భూసేకరణ, పార్టీ ఫిరాయింపులు, డ్రగ్స్ కేసుల్లో విమర్శలకు మాత్రమే పరిమితమై, ప్రజలను మోసం చేసేలా బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు కాలం వెల్లదీస్తున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఆలోచన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. అప్పుడు కేసీఆర్ ఫాంహౌస్ నుంచి పాలన చేస్తే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. ఆదానీకి సంబంధించిన డొనేషన్ ను తిరస్కరించామని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాన్ని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్ర ఖజానాతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడానికి కారకులైన కాంట్రాక్టర్ల నుంచి తీసుకున్న డొనేషన్లను రేవంత్ రెడ్డి ఎందుకు వాపస్ ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో చెరువులను ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి కోట్లాది రూపాయల దండుకున్న ఆక్రమణదారులు, బిల్డర్ల నుంచి వచ్చిన విరాళాలను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా 6 మోసాలు, 66 అబద్ధాలతో కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీ అసమర్థతను, వైఫల్యాల పాలనపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యమంటే.. బీర్లు అమ్ముకోవడం.. భూములు అమ్ముకోవడం. కూలగొట్టడం.. కొల్లగొట్టడం. దోచుకోవడం.. దాచుకోవడమేనంటూ అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజాక్షేత్రంలో చర్చకు



సిద్ధమా అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలు ఒకరినొకరు విమర్శించుకుంటూ, ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తూ కాలం వెల్లదీస్తున్నారని విమర్శించారు. మేమే అధికార పార్టీ అన్నట్లుగా కాంగ్రెస్.. మేమే ప్రతిపక్ష పార్టీ అన్నట్లుగా బీఆర్ఎస్ నాయకులు ఒకరికొకరు విమర్శించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తొలి ఏడాది పరిపాలించిన తీరు, తీసుకున్న నిర్ణయాలు, చేస్తున్న పనులు.. గత బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది చేసిన పనులు, నిర్వహణ అంశాలు పరిశీలిస్తే.. బీఆర్ఎస్ అడుగుల్లో, ఆలోచనల్లోనే కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తున్నట్లుగా ప్రతి సంఘటనలో కనపడుతున్నదన్నారు..నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం సకల జనుల సర్వే చేస్తే...నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన అంటున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కాంగ్రెస్ నాయకుల అక్రమాలపై విచారణ జరిపించి, దోషులను జైలుకు తరలిస్తామని చెప్పింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దోషులను వదలిపెట్టేది లేదంటూ ప్రకటించారన్నారు..ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అక్రమాల్లో దొంగలను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని గత సీఎం కేసీఆర్ ప్రకటిస్తే.. కాళేశ్వరం కుంగింది.. కారకులెవ్వరో తెలిసింది.. కాంట్రాక్టర్లను వదలిపెట్టం.. విచారణ జరిపించి మంత్రులు, ముఖ్యమంత్రులెవ్వరినైనా వదిలిపెట్టమని రేవంత్ రెడ్డి మాట్లాడారు. డ్రగ్స్ మాఫియా, మియాపూర్ భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే తీరును ప్రదర్శిస్తున్నది. డ్రగ్స్ కేసు, మియాపూర్ భూముల వ్యవహారం, ఓటుకు నోటు కేసుతో సహా అనేక కేసుల్లో విచారణ సంఘాలు నత్తనడకన నడూస్తూ కాలం వెల్లదీస్తూ దాటవేసే ధోరణిలో వెళ్తున్నాయి. రాష్ట్రంలో అప్పులు చేస్తూ ప్రభుత్వాన్ని నడిపించిన కేసీఆర్ పంథాలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారని విమర్శించారు..నాడు కేసీఆర్.. మూసీ సుందరీకరణ చేసి.. ట్యాంక్ బండ్ ను కొబ్బరినీళ్లలా నింపుతామంటే.. నేడు రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన చేస్తామంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి, టీడీపీ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేను ఫిరాయించి, కాంగ్రెస్ గుర్తుపై ఎంపీ టిక్కెట్ ఇచ్చింది. పాలన-పరిపాలన పరంగా చూస్తే మొత్తంగా బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలది ఒకే పంథా. అయితే, బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీ ఒకరినొకరు విమర్శించుకుంటూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాయి. గతంలో లక్ష రూపాయల మేరకు రుణమాఫీ చేస్తామని బీఆర్ఎస్ పార్టీ చెబితే.. రూ. 2 లక్షల రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి ఒట్టు మీద ఒట్టుపెట్టి గట్టెక్కేలా వ్యవహారం నడిపారు. రాష్ట్రంలో ఒక్క గ్రామంలో అయినా కనీసం ఒక్క రైతుకైనా బ్యాంకు నుంచి రుణవిముక్తుడు అయ్యాడని ప్రకటించిన దాఖలాలు లేవు. ప్రజల నుంచి భూసేకరణ విషయంలో బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలది ఒకే తీరు. ఆదానీకి సంబంధించిన డొనేషన్ ను తిరస్కరించామని రేవంత్ రెడ్డి చెబుతుంటే.. ఒప్పందాల గురించి బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. తెలంగాణ ఖజానాతో నిర్మించిన కాళేశ్వరం కుంగడానికి కారకులైన కాంట్రాక్టర్ల నుంచి తీసుకున్న డొనేషన్లను రేవంత్ రెడ్డి ఎందుకు వాపస్ ఇవ్వలేదు..? చెరువులను ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి కోట్లాది రూపాయల దండుకున్న ఆక్రమణదారులు, బిల్డర్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇచ్చిన డొనేషన్లను తిరిగి ఎందుకు ఇవ్వలేదు..? కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విషపూరిత ఆహారం తిని వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలు, కుట్రలను ఎండగడుతాం. కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీల బండారాన్ని బట్టబయలు చేస్తాం. 6 మోసాలు, 66 అబద్ధాలతో కాలం వెలిబుచ్చుదామనుకుంటే వదిలిపెట్టే ప్రసక్తేలేదు.

## ‘పది’లో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఫెయిల్ అయితే చదువు నిలిపివేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే చదువులో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా పని చేయాలని ఆదేశించారు. ఇప్పటి నుంచే పిల్లలను ఆయా సబ్జెక్టుల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. డిసెంబర్ చివరి నాటికి సిలబస్ పూర్తి చేయాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఆ సమయంలో పౌష్టికాహారం అందించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. 6 నుంచి 8 తరగతుల వరకు స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ అందించేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నామన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ మాట్లాడుతూ సబ్జెక్ట్ టీచర్ సెలవులో ఉంటే డిప్యూటేషన్‌పై మరో టీచర్‌ను కేటాయించాలన్నారు. అభ్యాస దీపికలతోపాటు విద్యార్థులకు మరింత సమాచారం అందించేందుకు ఖమ్మం నాలెడ్జ్ బుక్‌లెట్ తయారు చేస్తున్నామని అన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీ పడొద్దని ఆదేశించారు. డీఈవో ఎస్ఎస్ శర్మ, ఎంఈవోలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

## రాయపూడి జయశంకర్ మృతదేహానికీ పూలమాల వేసి నివాళులర్పించిన

-కూరపాటి వెంకటేశ్వర్లు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

బుధవారం తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటు ఉపాధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు రాయపూడి జయకర్ రాత్రి 11:30 గంటలకు మృతిచెందారు.పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు అనంతరం కుటుంబ సభ్యులతో పొలిటి బ్యూరోసభ్యులు బక్కని నరసింహులు మాట్లాడి ఓదార్చడం జరిగింది. కుటుంబానికి అండగా ఉంటామని జయకర్ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. జయకర్ మరణం పట్ల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు టీటీడీ బోర్డు మెంబర్ నన్నూరు నర్సిరెడ్డి పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తీవ్ర దిగ్భ్రాంతిని సంతాపాన్ని తెలియజేశారు పరామర్శించిన వారిలో పార్లమెంటు నాయకులు గుత్తా. సీతయ్య పార్లమెంట్ అడాకుమిటి సభ్యులు వడ్డెం. విజయ్ నగర నాయకులు గుండె పిన్నినాగేశ్వరావు తాళ్లూరి శ్రీనివాసరావు బాతరాజు కనకయ్య కందిబండ నరసింహా రావు ఎస్ వి రమణ కామినేని శ్రీనివాసరావు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడులు.




సత్తుపల్లి నవంబర్27 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి ఘనంగా జరిగింది. బుధవారం శివాలయంలో 41 ఒక్కరోజు దీక్షలో వుండి,ఈ రోజున శివాలయంలో స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సుమారు 40 మంది భక్తులు మేళతాళాలతో గ్రామంలోని ఊరేగింపు చేపట్టారు. శబరిమలై వెళ్లేందుకు సిద్ధము కాగా గ్రామంలో ఉన్న భక్తులు,గ్రామ ప్రజలు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు పోటు ప్రసాద్

-ఆయన అకాల మరణం బాధాకరం


-దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాజకీయాల్లో నిబద్ధత కలిగిన నాయకుల్లో పోటు ప్రసాద్ ఒక్కరని ఆయన అకాల మరణం తనను కలిచి వేసిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీలో ప్రస్తుతం ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఉన్న ఆయన ఆ పార్టీ తరుపున అనేక ప్రజా సమస్యల పై పోరాడి విజయం సాధించారని కొనియాడారు. పోటు ప్రసాద్ మరణం సీపీఐ పార్టీతో పాటు ఆయన్ను అభిమానించే అన్ని వర్గాలకు లోటు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు.

# పోటు ప్రసాద్ మృతికి ఎంపీ వద్దిరాజు సంతాపం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ హఠాన్మరణం పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దిగ్భ్రాంతి చెందారు. ఆయన మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. పోటు ప్రసాద్ విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టుగా ఉంటూ.. పీడిత, తాడిత వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడ్డారని ఎంపీ రవిచంద్ర నివాళులు అర్పించారు. ప్రసాద్ తల్లిదండ్రులు, అన్నదమ్ములు అంతా కమ్యూనిస్టుల ఉంటూ.. ఎర్రజెండా నీడలో నిబద్ధతగా పని చేశారని కొనియాడారు. ప్రసాద్ కుటుంబ సభ్యులకు, సీపీఐ శ్రేణులకు ఎంపీ రవిచంద్ర ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# శివుడికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించిన

-తాండ్ర వినోద రావు


ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



బుధవారం కార్తీక మాసం సందర్భంగా పాత ఎస్పీ ఆఫీసు రోడ్డు సుగ్గల వారి తోట శివాలయం నందు శివుడికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి ఖమ్మం పార్లమెంటు పోటీ చేసిన అభ్యర్థి తాండ్ర వినోద రావు, బిజెపి జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా శివాలయంలో పూజలు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అందరికీ శుభం కలగాలని కోరారు. మహారాష్ట్రలో బిజెపి కూటమి అధికారంలోకి రావటం చాలా సంతోషకరమైనదని ప్రజలందరూ కూడా బిజెపి వైపు చూస్తున్నారని రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలకు మంచి జరగాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్, పిల్లలమర్రి వెంకట్, దార్న శంకర్ , ఉదరి రాధాకృష్ణ, మొరం కిరణ్ కుమార్, కాకుమాను నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కుమార్తె వివాహ వేడుకల్లో

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



**బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి సీతక్క, జగ్గారెడ్డి, మధుయాష్కి గౌడ్, రఘువీర్ రెడ్డి తదితరులతో కలిసి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా// మద్ది శ్రీనివాస్ రెడ్డి.**

# నింగికి ఎగసిన ఎరుపెక్కిన ధ్రువ తార



ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోటు ప్రసాద్ గుండెపోటుతో మృతి.. ఖమ్మం ట్యాంక్ బండ్ వాకింగ్ ట్రాక్ వద్ద వాకింగ్ చేస్తూ గుండెపోటుతో మృతి చెందారు. నీతికి నిజాయితీకి నిలవటద్దం పోటు ప్రసాద్ అని,తన జీవితాన్నే కమ్యూనిస్టు పార్టీకి త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి. ఆయన మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటు. సీపీఐ పార్టీ జిల్లా నాయకులు బెజవాడ రవి, ఉట్లా కొండలరావు ,రహీం మందడపు రాణి ఘన నివాళులు అర్పించారు

# జోరుగా కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

మధిర పట్టణం అజాద్ రోడ్ లోని శ్రీరామ ఆయుష్ రెసిడెన్సీ లో ఈరోజు టీడీపీ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నూతనంగా 25 మంది తెలుగుదేశం పార్టీ సభ్యత్వం స్వీకరించారు. దార్శనికుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల తెలుగుదేశం పార్టీ అవలంబిస్తున్న విధానాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ప్రజలు టిడిపి లో చేరుతున్నారని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించిన టిడిపి రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, మధిర పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకుడు, మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, నాయకులు వేమూరి సునీల్, చెరుకూరి కృష్ణారావు, చిన్నం స్వామి తదితరులు పాల్గొన్నారు

# రైతులను ఇబ్బందులు పెడితే ఊరుకోం





**-తల్లాడలో సీసీఐ కేంద్రాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర..**

తల్లాడ, నవంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):

సాంకేతిక కారణాల నెపంతో పత్తి కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడితే ఊరుకోమని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హెచ్చరించారు. బుధవారం తల్లాడలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రైతులు ఇబ్బందులు పడకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి పత్తి కొనుగోలు అయ్యే విధంగా తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, దుగ్గిదేవర వెంకటలాల్, మువ్వ మురళి, రుద్రాక్ష బ్రాహ్మ, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, రేగల్ల సత్యం తదితరులు ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**-కార్పొరేటర్ కమర్తపు మురళి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10,000 రూపాయలు విలువ చేసే క్రికెట్ కిట్ ( క్రీడా సామాగ్రి ) ను కళాశాలకు వితరణగా 24 వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి బుధవారం అందించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. గోవిందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమర్తపు మురళి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదం చేస్తాయి అని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులు నేడు ప్రపంచవ్యాప్తంగా రాణిస్తూ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఈ శాంతి నగర్ కళాశాల విద్యార్థులు భవిష్యత్తులో ఐపీఎల్ క్రీడాకారుల స్థాయిలో ఎదిగే విధంగా ప్రాక్టీస్ చేయడానికి అవసరమైన కోచ్ లను కూడా ఏర్పాటు చేస్తాను అని తెలిపారు. ఈ కిట్ ద్వారా విద్యార్థుల క్రీడా నైపుణ్యం వెలికి తీయడానికి అధ్యాపకులు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. ఆడపిల్లలు కూడా క్రీడలలో పాల్గొని రాణించాలని , కళాశాలకు ఏ అవసరం వచ్చినా తాను ముందుంటానని భరోసా ఇచ్చారు. ప్రిన్సిపాల్ గోవిందరావు మాట్లాడుతూ గ్రామాలలోని క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ అంతర్జాతీయ



సాయికి ఎదుగుతున్నారని తెలిపారు. కళాశాలకు అన్ని విధాలుగా సహకరిస్తున్నందుకు కమర్తపు మురళికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో నేషనల్ కరాటే టోర్నమెంట్లో మొదటి బహుమతి సాధించిన కళాశాల విద్యార్థి ఎస్ కె ఖదీర్ పాషాను , జిల్లా గ్రంథాలయ వారోత్సవాల్లో జరిగిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ ,ద్వితీయ బహుమతి సాధించిన వి సింధు, ఎల్ సంజనలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు , సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల ( SOE )వన భోజన ఉద్యాన వేడుకలు






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాల, కళాశాల విద్యార్థులు కార్తీక వన భోజన ఉద్యాన వన వేడుకలు రఘునాథ పాలెం మామిడి తోటలో ఉల్లాసంగా జరిపారు, ఆటవిడుపు కార్యక్రమాలు, పాటలు పాడుతూ నృత్యాలుతో కేరింతలు కొడుతూ, తమ ఉత్సాహాన్ని ఆనందాన్ని పంచుకొంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంలో కళాశాల నుండి ఉద్యోగ ఉన్నతి పొందిన పలువురు ప్రిన్సిపాల్స్ కు కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి,ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. గౌరవ అతిథిగా హాజరు అయిన రిటైర్డ్ రీజినల్ కో ఆర్డినేటర్ మల్లెల సత్యనారాయణ కళాశాల విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధికి ఉన్నత లక్ష్యాలుతో ముందుకు వెళ్లి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని పలువురు ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేశారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సంతాపం.



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, శ్రామిక వర్గ పోరాటాలకు తీరని లోటని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రైతులకు బోనస్ ఇవ్వడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు

**- వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి..**



**తల్లాడ, నవంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వం రైతులకు వరికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇవ్వడం సంతోషకరమని వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి అన్నారు. బుధవారం తల్లాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సహకార ఆ సంఘంలో సన్నరకం ధాన్యాన్ని అమ్ముకున్న ప్రతి రైతుకు ప్రభుత్వం క్వింటాకు 500 బోనస్ రైతుల అకౌంట్లలో వేస్తుందని వెల్లడించారు. అమ్మిన మూడో రోజే బోనస్ వేస్తుందని సూచించారు. అర్హులైన ప్రతి రైతుకు బోనస్ అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ ఎంపీటీసీ దంపతుల చొరవతో రహదారి మరమ్మతులు



**కారేపల్లి, నవంబర్ 27, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండలం మాదారం గ్రామంలో డోలమైట్ చెక్ పోస్ట్ దగ్గర నుండి మాదారం గ్రామంలోకి వెళ్లే రహదారి చెట్లతో రోడ్డును అల్లుకుపోయి, గ్రామంలోకి వెళ్లడానికి తాము ఇబ్బంది పడుతున్న విషయాన్ని మాదారం గ్రామస్తులు బుధవారం మాజీ ఎంపీటీసీ సభ్యులు భాగం రూపా నాగేశ్వరరావు దంపతుల దృష్టికి తీసుకు వెళ్ళారు.తక్షణమే స్పందించిన వారు డోలమైట్ మేనేజ్మెంట్ వారితో మాట్లాడి వెంటనే జేసీబీ తో చెత్తాచెదారం, ముళ్ళపొదలను గీరించి, గుంతలు పూడిపించి రహదారిని శుభ్రం చేయించారు .అదేవిధంగా వీధిలైట్లను కూడా ఏర్పాటు చేయమని మేనేజ్మెంట్ వారితో మాట్లాడి ఒప్పించారు.తక్షణమే స్పందించినందుకు భాగం నాగేశ్వరరావు రూపలకు, అదేవిధంగా మాదారం గ్రామ డోలమైట్ మేనేజ్మెంట్ వారికి మాదారం గ్రామ ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుర్రం నరసయ్య ,తన్నీరు శేఖర్ , నాగళ్ళ సీతయ్య, వడ్డే వేంకన్న ,తాళ్లూరి రాంబాబు , తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి చేసే సేవ శాశ్వతంగా నిలిచిపోతుంది

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు విద్యార్థులు క్రమ పద్ధతిన కృషి చేయాలి**

**-వి.వెంకటాయపాలెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బోర్వెల్, పైప్ లైన్ ఆర్.ఓ. ప్లాంట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**-సమాజంలో నలుగురికి ఉపయోగపడే పనులు చేస్తూ సేవలు అందించే వారే శాశ్వతంగా నిలిచిపోతారు.జిల్లా కలెక్టర్**







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**


బుధవారం రఘునాధపాలెం మండలం వి. వెంకటాయ పాలెం గ్రామంలోని జహీర్ అహ్మద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 లక్షల 50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన బోర్ వెల్, పైప్ లైన్, ఆర్. ఓ.ప్లాంట్ ను, 50 వేల విలువ గల కరెంట్ మోటర్ ను జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కుతుంబాక బసవ నారాయణ, కుతుంబాక కోటేశ్వరరావు స్నేహానికి జ్ఞాపకార్ధంగా పాఠశాలకు 3 లక్షల 50 వేల విలువచేసే ఆర్.ఓ. ప్లాంట్, బోర్ వెల్, పైప్ లైన్ ను కూతుంబాక మధు, 50 వేల రూపాయల కరెంట్ మోటర్ ను కూరాకుల నాగభూషణం పాఠశాలకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పాఠశాల అవసరాలను తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా విద్యార్థుల శ్రేయస్సు గురించి ఆలోచించి వసతులు కల్పించడం సంతోషకరమని అన్నారు. పాఠశాలలో అవసరమైన టాయిలెట్లు సైతం రాబోయే రోజులలో పూర్తి చేస్తామని అన్నారు. పాఠశాలకు జహీర్ అహ్మద్ పేరు పెట్టారని, కొంత సమయం గడిచిన తర్వాత మన రంగు, కులం, మతం, ఆస్తి ఎవరు గుర్తు పెట్టుకోరని, సమాజంలో మనం చేసిన సేవే శాశ్వతంగా గుర్తుంటుందని కలెక్టర్ తెలిపారు. సమాజం కోసం పనిచేసే వారికి విలువ ఉంటుందని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదగడంతో పాటు ఇతరులకు సహాయం చేసే ఆలోచనతో ఉండాలని, మన గ్రామాలను,రాష్ట్రాలను బాగు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు చేయాల్సిన పనులు క్రమ పద్ధతి ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థి దశలో పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మన స్నేహితులు కూడా బాగా చదువుకునేలా ప్రోత్సహించాలని, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదివితేనే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని కలెక్టర్ అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పాఠశాలలోని లైబ్రరీనీ పరిశీలించి ఆకర్షణీయంగా, పిల్లలను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, షూస్ కొరకు గతంలో కలెక్టర్ అందించిన లక్షా 50 వేలతో కొనుగోలు చేసిన స్పోర్ట్స్ డ్రెస్, షూస్ ను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. అనంతరం దాతలు కూతుంబాక మధు, కూరాకుల నాగభూషణం ను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్య కమిటీ చైర్ పర్సన్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో డైట్ సప్లై కొరకు టెండర్ లు దాఖలు చేయాలి

**- ప్రభుత్వ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్**

**-డిసెంబర్ 9లోగా టెండర్ ఫారాలు దాఖలు చేయాలి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మం నందు రెండు సంవత్సరాల పాటు ఇన్ పేషెంట్, డ్యూటీ డాక్టర్స్, థెరప్టిక్ పేషెంట్లకు అవసరమగు భోజన వసతి (డైట్ సప్లై) చేయుటకు టెండర్లు కోరుతున్నట్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల ఏజెన్సీలు టెండర్ ఫారం కొరకు పదివేల రూపాయల విలువగల డిమాండ్ డ్రాఫ్ట్ ను మెడికల్ సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, ఖమ్మం పేరునా తీసి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఖమ్మం కార్యాలయం నుండి డిసెంబర్ 6 వరకు టెండర్ ఫారం పొంది, డిసెంబర్ 9లోగా సమర్పించాలని సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 29న జరిగే దీక్షా దివాస్ ను జయప్రదం చేయండి మాజీ ఎమ్మెల్యే సండ్ర

**-కల్లూరులో బిఅర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం**

**కల్లూరు నవంబర్ 27(ప్రజా జ్యోతి):**



కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 29న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా,ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు దీక్ష దివాస్ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గం నుండి బిఅర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు శ్వచ్ఛందంగ పెద్ద సంఖ్యలో పాల్గొనీ జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు.బుధవారం కల్లూరులో జరిగిన బిఅర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో బి అర్ ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావానికి ముందు జరిగిన ఉద్యమంలో కేసీఅర్ తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అని నినదించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారని అన్నారు.భీష్ముని లా పట్టు విడవకుండా ఆమరణ దీక్షను కొనసాగించి ఢిల్లీ మెడలు వంచి 60 ఏండ్ల తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర కల సాకారం చేసిన ధీరుడు,ఉద్యమ వీరుడు కేసీఆర్ అని కొనియాడారు.సకల జనులు తెలంగాణ ఉద్యమంలో ఉన్నప్పటికీ,కేసీఅర్ ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ ఉద్యమం చేసిన తీరు ప్రతి సందర్భంలో సమాజానికి తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు.ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలు గత, ప్రస్తుత ప్రభుత్వ పానలకు ఉన్న వ్యతాసం ఇప్పటికే అర్థం చేసుకున్నారని,రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, రాష్ట్ర సాధనలో కేసీఅర్ స్ఫూర్తి ఆదర్శం అని,రాబోవు రోజుల్లో రాష్ట్రంలో మళ్ళీ కేసీఅర్,కేటిఅర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకోవడం,బలపర్చడం తథ్యం అన్నారు.ఈ నెల 29న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు దీక్ష దివాస్ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గం నుండి బిఅర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు శ్వచ్ఛందంగ పెద్ద సంఖ్యలో పాల్గొనీ జయప్రదం చేయాలని తెలియజేశారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్,సీనియర్ నాయకులు డా.లక్కినేని రఘు,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కాటం నేని వెంకటేశ్వరరావు,కల్లూరు,పోచారం సొసైటీ చైర్మన్లు బోబోలు లక్ష్మణరావు,చావా వెంకటేశ్వరరావు,మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వర రావు,మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి,నాయకులు దేవరపల్లి భాస్కర్ రావు,మైనార్టీ నాయకులు సయ్యద్ ఆలీ,మేకల కృష్ణ,బిఅర్ఎస్ టౌన్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ,కొరకొప్పు ప్రసాద్,మైనార్టీ నాయకులు సయ్యద్ రావుఫ్,గుర్రం శ్రీనివాసరావు,సరాబు వెంకటేశ్వర రావు,పూసునూరి శ్రీనివాసరావు, సోషల్ మీడియా ప్రతినిధులు సిహెచ్ కిరణ్,ఇర్ఫాన్,మాజీ ప్రజా ప్రతినిధులు కట్టా ఆర్లప్ప,కొత్తపల్లి వేంకటేశ్వర్లు,కళ్యాణపు వెంకటేశ్వరరావు,గొల్లమందల ప్రసాద్,జర్పుల లీలావతి,నందిగాం ప్రసాద్,భాణోత్ కృష్ణ,ఖమ్మంపాటి రమేష్,కువ్వారపు విజయరావు మోదుగు వీరయ్య,పాలడుగు శంకర్ రావు,రామవరపు ప్రసాద్, తదితర నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలి

**-ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకి వారానికి రెండుసార్లు ఫోన్ చేసి ఫాలో అప్ చేయాలి**

**-ప్రభుత్వ పాఠశాలల పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**-జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులు పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు పని చేయాలి**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాఠశాలల హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ. లతో సమీక్షించారు. పాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఖాళీలు ఏర్పడ్డాయా, విద్యార్థుల హాజరు, పేరెంట్ టీచర్స్ మీటింగ్, నాలెడ్జ్ బుక్ లెట్, మిడ్ డే మిల్, సైన్స్ ఫెయిర్, న్యూట్రీ గార్డెన్, 10వ తరగతి పరీక్షలు, తదితర అంశాలపై మండలాల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,విద్యార్థుల జీవితంలో 10వ తరగతి పరీక్షలు చాలా కీలకమని, ఇక్కడ ఫెయిల్ అయిన విద్యార్థులు చదువు నిలిపి వేసే ప్రమాదం ఉందని, కావున వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వారం రోజులలో బాగా చదివే పిల్లలు ఏ కేటగిరి, యావరేజ్ పిల్లలను బీ కేటగిరీ, ఫెయిల్ అవుతారు అనుకునే పిల్లలను సి కేటగిరీ గా విభజించాలని అన్నారు. బీ క్యాటగిరి పిల్లలు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు పరిశీలించి, అందులో అవసరమైన అదనపు శిక్షణ అందించాలని అన్నారు. సి కేటగిరీ పిల్లలకు ముఖ్యమైన పాఠ్యాంశాలు అనేకసార్లు బోధిస్తూ పాస్ అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని అన్నారు. ప్రతి క్యాటగిరి విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థులకు పరీక్షలు అలవాటు అయ్యే విధంగా వీలైనంత వరకు ఎక్కువ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. సీ కేటగిరీ విద్యార్థులకు ఇప్పటి నుంచి గతంలో పరీక్షలలో అనేకమార్లు వచ్చిన ప్రశ్నలు, పాఠ్యాంశాలు బోధిస్తూ వారానికి రెండు రోజులు పరీక్షలు పెట్టాలని అన్నారు. చదువులో వెనుకబడిన సి క్యాటగిరి విద్యార్థుల తల్లిదండ్రులకు వారానికి 2 సార్లు ఫోన్ చేస్తూ పిల్లలను ఇంట్లో కూడా కొంత సమయం చదివించాలని, చదివే వాతావరణం ఇంట్లో కల్పించాలని, నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులు కౌన్సెలింగ్ చేయాలనీ అన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఆ సమయంలో వారికి మంచి పౌష్టికాహారం అందించాలని, దీనికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల కోసం జనవరి నెలలో ఒక మోటివేషన్ సెషన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులకు ఏదైనా సలహాలు, సూచనలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 8వ తరగతి చదివే విద్యార్థులకు




స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందించేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నామని, 16 పాఠశాలల్లో అమలు చేశామని అన్నారు. 16 పాఠశాలల్లో మంచి ఫలితాలు వచ్చాయని, మిగిలిన ఉన్నత పాఠశాలలో సైతం స్పోకెన్ ఇంగ్లీష్ విద్యార్థులకు నేర్పే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ ద్వారా వచ్చే మార్పు ఇతర శాఖల ద్వారా సాధ్యం కాదని, మన పై అత్యధిక బాధ్యత ఉంటుందని, దీనినీ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డా. శ్రీజ మాట్లాడుతూ,పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్లు ఏదైనా కారణం చేత సెలవు లో ఉంటే మండల పరిధిలో డిప్యూటేషన్ విధులు కేటాయించి ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. విద్యార్థుల హాజరు అంశాన్ని ప్రతి వారం మండల విద్యా శాఖ అధికారి రివ్యూ చేయాలని, తక్కువ హాజరు ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి ఫాలో అప్ చేయాలని అన్నారు. పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్ ఏర్పాటుకు వీలుగా అవసరమైన కూరగాయల మొక్కలు, మెడిసినల్ మొక్కలు గ్రామాలలోని నర్సరీలో పెంచేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అభ్యాస దీపికలతో పాటు విద్యార్థులకు మరింత సమాచారం అందించేందుకు ఖమ్మం నాలెడ్జ్ బుక్ లెట్ తయారు చేస్తున్నామని, మండలాలలో ఒక్కో సబ్జెక్ట్ నుంచి నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఈ బుక్లెట్ రూపొందిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం పర్యవేక్షణకు ప్రతిరోజు ఒక్క ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలని, పిల్లల భోజనం నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, ఎం.ఈ.ఓ లు, హెడ్మాస్టర్ లు, తదితరులు పాల్గోన్నారు.

# గురుకుల విద్యార్థులు ప్రపంచ స్థాయి క్రీడాకారులు ఎదగాలి

**-స్వామీ"నారాయణ గురుకుల్ లో విలువలతో కూడిన విద్య**

**-సంస్కృతి సాంప్రదాయం విలువలకు పెద్దపీట**

**-ఖమ్మంలో స్వామినారాయణ్ గురుకులం ఏర్పాటు**

**-క్రీడలతో మానసిక ఉల్లాసం ,ఆరోగ్యం**

**-ఆటలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయి**

**-గురుకుల ద్వారా సమగ్ర విద్య**

**-ఇంటిగ్రేటెడ్ గురుకులాలతో ప్రపంచ స్థాయి విద్య**

**-2024 ఒలింపిక్స్ సభలో మంత్రి "తుమ్మల"**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

గురుకులాల విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకొని ప్రపంచస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మోనాబాద్, చేవెళ్ల రోడ్డులోని శ్రీ స్వామి నారాయణ గురుకులలో నిర్వహించిన "గురుకుల ఒలింపిక్స్ - 2024" క్రీడా వేడుకలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. తొలుత క్రీడాకారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ స్వామి నారాయణ ట్రస్టు ప్రపంచవ్యాప్తంగా 60కి పైగా గురుకులాలు నిర్వహిస్తుందన్నారు. శ్రీ స్వామి నారాయణ ట్రస్ట్ దేశానికి ప్రపంచానికి విలువలు సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన విద్యనుందిస్తున్నారని తెలిపారు. మానవాళికి దేశానికి తగినంత సేవ చేసే అవకాశం ఈ విద్యాలయం ద్వారా లభిస్తుందన్నారు. దేశ సౌభాగ్యం, భారతదేశం సాంప్రదాయాన్ని విలువలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే అవకాశం ఈ విద్యాలయం ద్వారా లభిస్తుందన్నారు. ఖమ్మంలో ఇలాంటి విద్యాలయం ఉండాలని స్వామీజీని ఏర్పాటు చేయమని ప్రార్థించామని ఖమ్మంలో కూడా ఈ విద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం విద్యార్థులు చాలా మంది ఇక్కడ చదువుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విద్యాలయం నుంచి వెళ్లే ప్రతి పౌరుడు తలెత్తుకొని భారతావని యొక్క సంస్కృతి సాంప్రదాయాలను చాటాలన్నారు. తెలంగాణ విద్యార్థులు చదువులతోపాటు క్రీడలలో సత్తా చాటాలన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభ పాటవాలను చాటి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చదువులతోపాటు క్రీడలలో రాణించిన వారికి ఉద్యోగ భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భవిష్యత్తులో ఒలంపిక్స్ కు ఆతిథ్యమిచ్చేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తామన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక,మానసిక అభివృద్ధికి దోహద పడతాయన్నారు. శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, మానసిక ఒత్తిడి తగ్గుతుందని,సామాజిక సంబంధాలు బలపడతాయని పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఆటలతో మనసుకు ఆనందాన్ని ఇస్తాయని, శరీరాన్ని బలంగా ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు. క్రీడలు ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వివరించారు. సామరస్యం, సహకారం, స్నేహం వంటి విలువలను పెంపొందిస్తాయని వీటికి తోడు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవచ్చున్నారు. తెలంగాణ ప్రభుత్వం గురుకులాల ద్వారా సమగ్ర విద్యా విధానాన్ని అమలు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు కార్పోరేట్ విద్యకుద్దీటుగా నూతన ఆధునిక సాంకేతిక పద్ధతులలో విద్యను అందిస్తున్నట్లు మంత్రి తుమ్మల వివరించారు. నూతనంగా ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటుతో ప్రపంచస్థాయి విద్యా విధానాన్ని అమలకు పూనుకున్నట్లు పేర్కొన్నారు.

# ప్రాథమిక పాఠశాల సమస్యలపై వినతి పత్రం



రఘునాథపాలెం ప్రజా జ్యోతి

బుధవారం ఉదయం యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ని కలిసి వి.వి.పాలెం ప్రాథమిక పాఠశాల సమస్యలపై వినతి పత్రం అందజేసిన ప్రధాన ఉపాధ్యాయురాలు వీరకుమారీ ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల కాంగ్రెస్ నాయకులు యరగర్ల హనుమంతరావు,యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఆశ్రీప్,అల్లే సాయికిరణ్,తుపాకుల శ్రీను,చిలుకూరి ఉపేందర్,కూరపాటి ఉదయ్,బెల్లంకొండ వాసు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణా



ప్రజా జ్యోతి మధిర

మధిర నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ట్యాంక్ బండ్ ద్వారా అంబారపేట వైపు ఇసుక ట్రాక్టర్లు వెళ్తున్న వైనం సామాన్యులకు అందని ఇసుక యదేచ్ఛగా అక్రమార్కులు ఇసుక రవాణా పోలీస్ లు. ఎంత నిగ పెట్టినా ఆగని ఇసుక అక్రమ రవాణా అరికట్టే వారే లేరా అని చర్చించుకుంటున్న ప్రజలు

# నూతన ఎస్సైగా తోట నాగరాజు బాధ్యతలు స్వీకరణ



కల్లూరు నవంబర్ 27(ప్రజా జ్యోతి):

కల్లూరు నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా తోట నాగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై నాగరాజు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి బదిలీపై కల్లూరు రావడం జరిగింది.ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఇప్పటి వరకు కల్లూరు ఎస్సైగా పనిచేసిన ఎస్కే షాకీర్ మహబూబాబాద్ బదిలీపై వెళ్లడం జరిగింది.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం

## -ఆటో వర్కర్స్ యూనియన్ వనసమారాధనలో దయాకర్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం సాధ్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని గోపాలపురం మామిడితోటలో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా, అధ్యక్షుడు సిహెచ్. విప్లవ్ కుమార్ ఆధ్వర్యంలో వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అలాగే కార్మికులకు కూడా తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. మంత్రి పొంగులేటి, మరో ఇద్దరు జిల్లా మంత్రుల చొరవతో జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పక్షాన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ. నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిజ్జల రామకృష్ణ రెడ్డి,



ఆటో యూనియన్ పార్లమెంటు కమిటీ అధ్యక్షులు బొల్లిని నాగరాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సైదులు, నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, పార్లమెంటు కమిటీ ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు, నగర ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పాష, జిల్లా కార్యదర్శి దేవా, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దల నగేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాయుడు, నగర ఉపాధ్యక్షుడు జానీ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు కార్యవర్గం నియమామకం

ప్రజా జ్యోతి మధిర

మధిర పట్టణ అధ్యక్షులు గా బొల్లెద్దు రాజేందర్ప్రధాన కార్యదర్శిగా నీలం రమేష్ ఎన్నికయ్యారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాద్ జింఖానా గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన సభ విజయవంతం కోసం రాష్ట్ర వ్యాప్తంగా మాల మహానాడు కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ప్రతి గ్రామం లో కమిటీలను ఎన్నుకుంటున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ ఒకటిన జరిగే మాలల సింహగర్జన సభకు మధిర పట్టణం నుండి భారీ స్థాయిలో జన సమీకరణ చేస్తున్నట్లు వారు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మాల మహానాడు మధిర పట్టణ బాధ్యతలు అప్పగించిన మాల పెద్దలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.





# వైద్యం వికటించి బాలింత మృతి



## -ప్రాణం ఖరీదు 10 లక్షలు... నిర్ణయించిన పెద్దలు.

సత్తుపల్లి నవంబర్27 ప్రజా జ్యోతి.

వైద్యం వికటించి ఓ బాలింత మృతి చెందిన సంఘటన సత్తుపల్లి పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బంధువుల తెలిపిన వివరాలు ప్రకారం వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామానికి చెందిన పిల్లి స్నేహలత (25) నిండు గర్భిణీ కావటంతో, శుక్రవారం ప్రసవ నిమిత్తం సత్తుపల్లిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకువచ్చారు. మరుసటి రోజు ఆపరేషన్ చేయగా పండంటి బాబుకి జన్మనిచ్చింది. కానీ ఆ తల్లి స్పృహలోకి రాకపోవడంతో, ఆమెను రక్త సంబంధీకులు, బంధువులు కూడా చూపించక పోయేసరికి అనుమానం వచ్చింది. ఫిట్స్ వచ్చాయని,మన దగ్గర సరైన పరికరాలు లేవని ఖమ్మం తరలించాలి అనటంతో,హాస్పిటల్ యజమానులే అంబులెన్స్ మాట్లాడి ,ఖమ్మం ఓ ప్రైవేటు హాస్పిటల్ కి తరలించారు. ఐసీయూలో ఉంచి వైద్యం చేస్తుండగా బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది. మృతదేహాన్ని




సత్తుపల్లి కి తీసుకువస్తుండగా,ఎక్కడ హాస్పిటల్లో గొడవలు చేస్తారని,రాజకీయ నాయకులు,ఆసుపత్రి నిర్వహకులు కిష్టారం దగ్గర అంబులెన్స్ ని ఆపి,పది లక్షల రూపాయలకు సెటిల్మెంట్ చేశారు. నిండు ప్రాణం ఖరీదు 10లక్షలు. ఆరు రోజుల బాబుని చూసి, చనిపోయిన బిడ్డను చూసి బంధువులు, రక్తసంబంధీకులు రోదనలు మిన్నంటాయి.



# ప్రతి కుటుంబంలో సంతోషం తెచ్చింది ప్రజా ప్రభుత్వం







**-ప్రతి కుటుంబం లబ్ధి పొందేలా ప్రజా ప్రభుత్వ పథకాలు**

**-ఖమ్మం రూరల్ మండలంలోని మద్ది ఎల్లారెడ్డి ఫంక్షన్ హాలులో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం నిర్వహణ**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబం లబ్ధిపొంది సంతోషంతో ఉందని తెలుపుతూ తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. అలేఖ్య పుంజాలాచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం నాయుడుపేట చౌరస్తాలోని మద్ది ఎల్లారెడ్డి ఫంక్షన్ హాలులో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలను ఆవిష్కరిస్తూ, రాజీవ్ ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా, మూసి రివర్ డెవలప్మెంట్, స్పోర్ట్స్ యునివర్సిటీ, 25 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం, డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచడం, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం ద్వారా మెయిన్స్ పరిక్షకు అర్హత పొందిన అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, సన్న రకానికి క్వింటాల్ కు 500 బోనస్ అదనంగా అందిస్తూ, త్వరగా కొనుగోలు చేసేలా చేపట్టిన చర్యలు, డ్రగ్స్ అరికట్టేందుకు తీసుకున్న చర్యలపై తమ సాంస్కృతిక కళా ప్రదర్శనలు ద్వారా కళాకారులు వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ/ మైనారిటీ సంక్షేమ అధికారి కె. సత్యనారయణ, జిల్లా యువజన, క్రీడా సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, ఎం.పి.డి. ఓ. కుమార్, మండల విద్యా శాఖ అధికారి శ్రీనివాస్ రావు, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జువారి సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీల సన్నాహక సమావేశం



ప్రజా జ్యోతి మధిర

మన మధిర లో దివ్యశ్రీ ట్రేడర్స్ (వాణి ట్రేడర్స్) షాపు నందు బుధవారం జువారి సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రి లకు మీటింగ్ ను అరేంజ్ చేసి జువారి సిమెంట్ కంపెనీ ఇంజనీర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో కంపెనీ యొక్క నాణ్యతను గురించి జువారి సిమెంట్ యొక్క ప్రాముఖ్యతను గురించి తాపీ మేస్త్రిలకు తెలియచెప్పి అల్పాహారం అందించి తాపీ మేస్త్రులకు ఉపయోగపడే విధంగా బహుమతిగా గిఫ్ట్ ను అందజేసినారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమాని వాణి ట్రేడర్స్ అధినేత నాళ్ళ శ్రీనివాసరావు, జువారి కంపెనీ ఇంజనీర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న

**-ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు**



పాలేరు నవంబర్27 ప్రజా జ్యోతి

ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తుంది.అందులో భాగంగానే రైతులకు సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించింది. ఇచ్చిన హామీ ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన మూడు రోజుల్లోనే సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశారాని కూసుమంచి మండలం పాలేరు గ్రామానికు చెందిన రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పాలేరు ఐకేపీ సెంటర్ నందు పాలభిశేఖం చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏడవెల్లి రాంరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి కిసాన్ సెల్ బాదావత్ నరేష్, కొత్త పుల్లారెడ్డి, యడవెల్లి పుల్లారెడ్డి, చాపల నరేష్, బత్తుల నరసయ్య, బండ్ల వెంకట రెడ్డి బత్తుల ఉప్పయ్య, బత్తుల అంజయ్య,యడవెల్లి ఉపేందర్ రెడ్డి, బొజ్జ నర్సి రెడ్డి, గంద్ర సోమిరెడ్డి, పందిరి దామోదర్ రెడ్డి,యడవెల్లి అనిల్ రెడ్డి మహిళ రైతులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**-కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు**



పాలేరు నవంబర్ 27 ప్రజా జ్యోతి

పాలేరు నియోజకవర్గం కూసుమంచి గ్రామానికి చెందిన కోలిక పొంగు వెంకన్నబి ఉప్పమ్మ దంపతుల కుమారుడు కోలిక పొంగు సతీష్- శ్రీలేఖ వివాహ వేడుకకు బుధవారం కాంగ్రెస్ పార్టీ కూసుమచి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ .శ్రీనివాసరావు, సతీమణి కొండ. శ్రీ విజయ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# హాలో మాల చేలో హైదరాబాద్



ప్రజా జ్యోతి మధిర

హైదరాబాదులో డిసెంబరు 1న జరుగు మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని లక్షలాదిగా తరలిరావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర కో చైర్మన్ మదిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు ముదిగొండ మండలంలో వెంకటాపురం చిరుమర్రి సువర్ణపురం గోకినేపల్లి ఖానాపురం బాణాపురం తదితర గ్రామాల్లో లింగాల రవికుమార్ పర్యటించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్ల ఫలాలు ప్రతిభ ఆధారంగా దళితులు ఉమ్మడిగా అనుభవించాలని ఎస్సీ రిజర్వేషన్లను ప్రస్తుత జనాభా ప్రాతిపదికన 15% నుండి 20% పెంచాల్సిన అవసరం ఉందని లింగాల రవికుమార్ అన్నారు మాదిగ సోదరుల అభివృద్ధిని మాలలు అడ్డుకోలేదని మాదిగలు మరియు ఇతర కులాల చైతన్యం అభివృద్ధి హక్కులకై ఐక్య ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర మాలలకు ఉన్నదని భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు మాలల సింహగర్జన పోస్టర్ ను ముదిగొండ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ ఉండేటి శ్రీనివాసరావు ఉద్యోగ ఉద్యోగ సంఘ నాయకులు తోటమల సీతారాములు మండల కన్వీనర్ కొమ్ము నరసింహారావు మదిర నియోజకవర్గ కో కన్వీనర్ కామాల రామనాథం ఖానాపురం మాజీ సర్పంచ్ మాలోజి ఉషాగోవింద్ ముడుసు రవి వేల్పుల లక్ష్మణరావు జట్టి వినోద్ తదితరులు పాల్గొన్నారులి

# ఘనంగా రేవంత్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహం

**హైదరాబాద్ :** శంషాబాద్ లోని జిఎంఆర్ అరీనా కళ్యాణవేదికగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి, రజిత దంపతుల కూతురు రుత్విక రెడ్డి, అభిజిత్ రెడ్డిల వివాహ మహోత్సవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు.. మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు, పలువురు నేతలు హాజరయ్యారు. వధూవరులకు పుష్పగుచ్ఛాన్ని అందించి, శుభాకాంక్షలు తెలిపి వారిని నిండు మనసుతో ఆశీర్వదించారు.

# మాలల సింహగర్జన



ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

మాల మహానాడులో భాగంగా మాలల సింహగర్జన హాలో మాల చలో హైదరాబాద్ కార్యక్రమం కోసం గ్రామ గ్రామాన కమిటీ ఏర్పాటులో దేశీనేనిపాలెం గ్రామ ఎన్నిక లో అధ్యక్షుడిగా సోమా రవికాంత్ ఉపాధ్యక్షుడిగా మల్లెల మధుబాబు లను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ మెంబర్లుగా గుడిపూడి లక్ష్మణరావు,బొద్దుకోల సురేష్ తనమాల గోపి, రామాల సతీష్ ,సోమ వినోద్, సాంబత్తిన ఉత్తరయ్య,గుడిపుడి అనిల్, సాంబత్తిని బాలు గౌరవ సలహాదారులుగా మల్లెల ప్రకాష్ రావు కర్ణకోళ్ళ ప్రభాకర్ రావు లను ఎన్నుకోవడం జరిగింది... ఈ సందర్భంగా గ్రామ అద్యక్షుడు రవికాంత్ మాట్లాడుతూ గ్రామ మాలల పెద్దల సహకారంతో నిధిని సమకృచుకున్నామని గ్రామం తరుపున ప్రతివొక్కారు బయలుదేరి మాలల సత్త చాటి మాల సింహగర్జనను జయప్రదం చేయాలని కోరారు.

# కన్నతల్లిని స్మశానంలో వదిలేసిన కన్న కొడుకులు

జగిత్యాల ప్రజా జ్యోతి

8 రోజులుగా స్మశాన వాటికలోనే తల్లి రాజవ్వ ను వదిలేసిన కొడుకులు కొడుకు రాజవ్వ ను పెన్షన్ డబ్బుల కోసం దారుణం గా కొట్టటం తో ఆమెకు కాలు విరిగి కదలలేని స్థితి లో వుంది రాజవ్వ కు నలుగురు కొడుకులున్నా స్మశానం లో వదిలి వేయటం తో ఆమె పరిస్థితి చూసి స్థానికులు కన్నీళ్లు పెడుతున్నారు. విషయం తెలుసుకున్న అధికారులు రాజవ్వ ను హాస్పిటల్ కు తరలించి చికిత్స చేయిస్తున్నారు

# ఖమ్మం ఆర్టీసి డిపోలో దారుణమైన సంఘటన



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం RTC డిపో లో డ్రైవర్ గా పనిచేస్తున్న పెంటయ్య అయ్యప్ప మాల వేసుకుని ఉదయం వేళ విధులకు హాజరు కావడానికి వెళ్తుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ చేయించుకోవాలని అక్కడ సెక్యూరిటీ పట్టు పట్టారు., నేను అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్నాను, బ్రీత్ అనలైజర్ టెస్ట్ మా దీక్షకే అవమానం అని ఆయన తెలిపినప్పిటికి అక్కడ ఉన్న సెక్యూరిటీ బలవంతంగా వారితో బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ చేయగా ఇది తెలుసుకున్న అయ్యప్ప దీక్షా పరులు దీన్ని ఖండించారు..

# ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యం

**-ఇప్పటికే రెండు లక్షలు రుణమాఫీ అమలు చేశాం.**
**-సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నాం.**
**- త్వరలోనే అర్హులందరికీ ఇందిరమ్మండ్లు.**
**-కూసుమంచి మండల పర్యటనలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





పాలేరు నవంబర్ 27 ప్రజా జ్యోతి

ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదలరాజ్యం అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కూసుమంచి మండలం జీల చెరువు, చేగోమ్మ, ముత్యాల గూడెం గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ అమలు చేశామన్నారు. వడ్లకు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాల్లోని ప్రతి గింజలు కొంటామని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు. అభివృద్ధి సంక్షేమమే ప్రధాన అంశంగా నేడు జీల చెరువు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. ఇంకా మారుమూల గ్రామాల అభివృద్ధికి అనేక నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంతర్గత రహదారుల అభివృద్ధి తమ ప్రభుత్వ ధ్యేయమని ప్రకటించారు. అవసరమైన మేరకు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిసి రాధారెడ్డి నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, జిల్లా నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సరోగసి కోసం పిలిచి లైంగిక వేధింపులు

**- అపార్ట్‌మెంట్ తొమ్మిదవ అంతస్తు పై నుండి దూకి చనిపోయిన మహిళ**



. ప్రజా జ్యోతి

**-హైదరాబాద్ - మై హెూమ్ భుజ అపార్ట్‌మెంట్ తొమ్మిదవ అంతస్తు పై నుండి దూకి మృతిచెందిన ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అశ్విత సింగ్ (25) అనే మహిళ. సరోగసి ద్వారా పిల్లలను కనివ్వడం కోసం అశ్వితను సింగను తెచ్చుకున్న రాజేష్ బాబు అనే వ్యక్తి పిల్లలను కనివ్వడం కోసం పది లక్షల డీల్‌ను మాట్లాడుకున్న రాజేష్ బాబు.. గత కొన్నాళ్లుగా అశ్వితను లైంగికంగా వేధిస్తున్న రాజేష్ బాబు.. అతని ప్రవర్తన నచ్చకపోవడంతో పారిపోవడానికి ప్రయత్నించిన అశ్విత సింగ్.. తప్పించుకునే క్రమంలో అపార్ట్‌మెంట్ తొమ్మిదవ అంతస్తు పై నుండి దూకి చనిపోయిన అశ్విత సింగ్..**

**అశ్విత సింగ్‌కు భర్త మరియు నాలుగు సంవత్సరాలలో బాబు ఉన్నాడు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు..రాజేష్ బాబు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు..**

# మేము బయట చిరుతిళ్ళు తినలేదు

**- మాగనూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు**

. ప్రజా జ్యోతి

-మేము బయట తిన్నామని ఎమ్మెల్యే ఎలా అంటాడు.. పోయి ఎమ్మెల్యేనే అడుగుతాం మేము తిన్నది చూసాడా ఆయన?
-మా స్కూల్ గేట్ తాళం వేసి, ఇద్దరు సార్ వాళ్లు గేట్ దగ్గరే ఉంటే మేము బయటకి వెళ్ళి ఎలా తింటాం?
-అన్నం మెత్తగా ఉడికింది. ఆలుగడ్డలు, వంకాయలు ఉడకకుండానే అన్నం పెట్టారు.
-అది తిని మాకు వాంతులు, కడుపు నొప్పి అయ్యాయి - మాగనూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు